RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 46 పేజీలు - 08 మంగళవారం 13 జనవరి 2026

## మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి షాక్

### - 5 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఐటి శాఖ

**తొలి అక్షరం/జనగామ,జనవరి 12:** జనగామ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి చెందిన రూ.5కోట్ల విలువైన ఆస్తులను ఐటీ అధికారులు అటాచ్ చేశారు. బినామీ యాక్ట్ కింద సిద్ధిపేట, జనగామలో ఆయనకు చెందిన పలు విలువైన ఆస్తులను అటాచ్ చేస్తూ ఐటీ అధికారులు సోమవారం ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తన కుమార్తె తుల్జా భవానీ రెడ్డి పేరు మీద జనగామ, సిద్ధిపేటలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పలు భూములు కొనుగోలు చేశారు. దీనిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఐటీ అధికారులు రంగంలోకి దిగి.. ఆ దిశగా విచారణ చేపట్టారు. తన కుమార్తెను బినామీగా పెట్టి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఐటీ అధికారులకు పలు ఆధారాలు లభ్యమయ్యాయి. ఆ క్రమంలో ఈ భూముల కొనుగోలుపై యాదగిరిరెడ్డి కుమార్తె తుల్జా భవానీరెడ్డిని విచారించారు. ఈ భూములు కొనుగోలు చేసేందుకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందంటూ తుల్జా భవానీ రెడ్డిని ఐటీ అధికారులు ప్రశ్నించారు. ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందో తనకు తెలియదని ఐటీ అధికారులకు ఆమె వెల్లడించింది. తన తండ్రి సంతకం పెట్టమని చెబితేనే.. తాను ఈ భూములకు చెందిన సేల్ డీడ్‌పై సంతకం చేశానంటూ ఐటీ అధికారులకు తుల్జా భవానీ దేవి వివరించారు. ఆమె చెప్పిన స్టేట్‌మెంట్‌ను ఐటీ శాఖ ఉన్నతాధికారులు రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ ఆధారంగా సిద్దిపేట, జనగామలో రూ.5కోట్లు విలువైన ఆస్తులను ఐటీ శాఖ అధికారులు ఫ్రీజ్ చేశారు.

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం






- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అంది స్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు.ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు మిగతా2లో...

## పిజెఆర్‌కు సిఎం రేవంత్ ఘన నివాళి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** దివంగత కాంగ్రెస్ నేత, మాజీమంత్రి పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్ లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. పిజెఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచన నేతగా కొనియాడారు. ఆయన ప్రజల కోసం నిరంతరంగా పాటుపడ్డారని అన్నారు. పేదల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిజెపి తనయ విజయా రెడ్డి,మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా పాల్గొని పిజెఆర్‌కు నివాళి అర్పించారు.



## విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్



- వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా కలెక్టర్లదే
- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటి సిఎం భట్టి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్ట్.. రాష్ట్ర విద్యా రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ఉపముఖ్యమంత్రి మరోసారి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లతో సోమవారం మిగతా2లో...

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన
- కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** పోలవరం - నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్క రించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది. కేంద్రం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు మిగతా2లో...

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

### డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ మిగతా2లో...

## సిఎం రేవంత్‌తో జార్ఖండ్ మంత్రి భేటీ



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జార్ఖండ్ ఆరోగ్యశాఖ మంత్రి డా. ఇర్ఫాన్ అన్సారీ కలిసారు. సిఎం ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి పనులపై వివరించారు.

## అబద్దపు హామీల అధికారానికి రెండేళ్లు

- ఎరువుల ఇవ్వలేని వాడు...ఏం ఉద్దరిస్తాడు
- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు



**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,జనవరి 12:** అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శి ంచారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్దరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకు పడ్డారు.మహబూబ్‌నగర్, నారాయణ పేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మిగతా2లో...



## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ది

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్
- అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు.
పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. మిగతా2లో...

## పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

- గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు
- పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్



2లో

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

(మొదటి పేజీ తరువాయి)

దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు భట్టి. స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనన్నారు. పనులు పూర్తి చేయడానికి క్యాలెండర్ ఖరారు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి వారం ప్రగతి సమీక్ష జరపాలని.. నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి 15 రోజులకు బిల్స్ పేమెంట్ చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ ఆదేశాల ద్వారా ప్రాజెక్ట్ అమలులో వేగం, జవాబుదారీతనం, పారదర్శకత ఉండేలా చూస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఎక్కువ సంఖ్యలో స్కూల్స్ అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కాగా, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్‌గా చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక సమానత్వం, సమగ్ర విద్యా అవకాశాలు అందరికీ అందుబాటులోకి రావాలనేది ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.

దేశంలోనే రోల్ మోడల్‌గా, గేమ్ ఛేంజర్‌గా నిలిచేలా ఈ స్కూల్స్ రూపకల్పన చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆధునిక సౌకర్యాలు, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా-కరిక్యులర్ యాక్టివిటీస్‌తో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ స్కూల్స్ దోహదపడతాయని రేవంత్ ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 105కి పైగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబడుతోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున స్కూల్స్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయించారు.

బ్జడెట్‌లో రూ.11,600 కోట్లు, మరిన్ని దశల్లో రూ.21,000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా కుల, మత, ఆర్థిక వివక్షలు తొలగి, అందరూ ఒకే వేదికపై చదువుకునే అవకాశం లభిస్తుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా విద్యను సమానత్వ సాధనంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇవి కేవలం భవనాల నిర్మాణం కాదు.. సమాజంలో సామరస్యం, సమాన అవకాశాలు, భవిష్యత్ తరాల బలోపేతం కోసం చేపట్టిన విప్లవాత్మక అడుగని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదించిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# పక్కాగా పనిదినాలు..కూలీ అమలు

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

# సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

- పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ములుగు డిపిఆర్ఓ రఫీ తదితరులు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరించడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, మీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.



# పేదల భూములకు రక్షణ కల్పిస్తాం

- భూములు అమ్మి డబ్బులు జమచేసుకునే ఆలోచన లేదు
- కూకట్‌పల్లిలో రిజిస్ట్రార్ కార్యాలయానికి పొంగులేటి శంకుస్థాపన



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 12:** తమ ప్రభుత్వం పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల 39 సబ్ రిజిస్టార్ కార్యాలయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాటిని 12 క్లస్టర్‌లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు వీటి నిర్మించేందుకు ముందుకురావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. డబ్బే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని స్పష్టం చేశారు. భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ అవసరాలకు భూములు తీసుకుంటే డబ్బులతో పాటు వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. హౌసింగ్ కాలనీల్లో.. 40ఏళ్ల క్రితం వేసిన లేఅవుట్లలో ఖాళీ స్థలాలు బై నంబర్స్ వేసి ఆక్రమిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడలేదని మరికొన్ని చోట్లా వేలం వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం తలుచుకుంటే కాపడకపోవడం అనేది ఉండదని ఆయన అన్నారు. అలాంటి భూములు వేలం వేయకుండా పార్కులు చేసి ప్రభుత్వం రక్షించాలను సూచించారు. పోలీస్ స్టేషన్లు.. భూముల పంచాయతీలు పరిష్కరించే కేంద్రాలుగా మారొద్దని ఆయన కోరారు. 40ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను బ్రోకర్లు కబ్జా చేస్తున్నారని ఎంపి ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు పేదలు కొనుక్కున్న భూములకు రక్షణ కల్పించాలని సూచించారు. పేదలు కొన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వం ధనికుల కోసం పనిచేయడం కాదని.. పేదల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

# సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

(మొదటి పేజీ తరువాయి)

హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్స్ ÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు. బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షిణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

# అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, ÷÷-లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

# ఘనముగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**పెద్దవంగర జనవరి 12 (తొలి అక్షరం):** మండల కేంద్రం లోని వద్దేకొతపెల్లి గ్రామంలో ఏకల విద్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసిన స్కూల్ మాతాజీ ముత్తినేని సత్తమ్మ ఆ తరువాత విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గిఫ్ట్స్ ఇవ్వడం జరిగింది వారు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు యువత స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు వివేకానంద స్వామి చికాగో నగరంలో చేసిన ప్రసంగం యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు స్వామి వివేకానంద జయంతి వేడుకలు భారతదేశం నలుమూలలా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వివిధ సంస్థలు, పార్టీలు, విద్యాసంస్థలు వివేకానందుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నాయి. ఆయన ఆదర్శాలను, బోధనలను స్మరించుకుంటూ, యువతకు స్ఫూర్తిని అందిస్తున్నారు వివేకానందుడి జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆలోచనలు, సందేశాలు నేటి యువతకు మార్గదర్శకమని వివిధ నాయకులు, ప్రముఖులు పేర్కొంటున్నారు. వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని, దేశాభివృద్ధికి పాటుపడాలని కోసం ప్రజలను కోస్తున్నారు ఈ వేడుకల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిలో వివేకానందుడి జీవిత చరిత్రపై ప్రసంగాలు, క్రికెట్ టోర్నమెంట్లు, రక్తదాన శిబిరాలు, శోభయాత్రలు వంటివి ఉన్నాయి అన్నారు ఈ కార్యక్రమంలొ అచల మానుకోట. సంచ్ తొర్రూర్ సంచ్ పరిరక్ష పి మంగ. సంచ్ సదక్ విజయ. ఆచార్య సత్తమ్మ గ్రామ సర్పంచ్ దాంతలపెల్లి పరశురాములు ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్. వార్డ్ మెంబర్స్ సోమరాపు పరశురామ్. దండుగల శ్రీకాంత్ గ్రామ ప్రజలు బొల్లు మహేందర్. తాంగేళ్లపెల్లి రాజేష్. తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ పరశురాములు సొంత ఖర్చులతో వీధి దీపాలు



**పెద్దవంగర జనవరి 12(తొలి అక్షరం):** మండలంలో వద్దేకొతపెల్లి గ్రామ పంచాయతీ గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం లభించింది. యువ సర్పంచ్ దంతలపెల్లి పరశురాములు చొరవతో గ్రామంలో కొత్త వెలుగులు వచ్చాయినూతన వీధి లైట్లను ఏర్పాటు కార్యక్రమం చేపట్టారు.గత కొంతకాలంగా రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేక గ్రామస్తులు, బాటసారులు ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి గ్రామంలోని ప్రధాన వీధులు మరియు కూడళ్లలో ఎల్.ఈ.డి లైట్లను ఏర్పాటు చేయించారు.సర్పంచ్ దగ్గరుండి విద్యుత్ సిబ్బందితో లైట్లను బిగించారు. రాత్రి వేళల్లో అంధకారం తొలగిపోయి, గ్రామం వెలుగులతో నిండిపోవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్య ఏదైనా వెంటనే స్పందించి పరిష్కరిస్తున్న సర్పంచ్ పరశురాములుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎర్రగొర్ల రమేష్. వార్డ్ మెంబర్స్ సోమరాపు పరశురామ్. దండుగల శ్రీకాంత్ వార్డ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇదునూరి వెంకన్న పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**● మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, -మండల అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ హరిప్రసాద్.**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం నందమూరి నగర్ కాలనీ కీ చెందిన మాజీ వార్డ్ సభ్యులు ఇదునూరి దిలీప్ సందీప్ విష్ణు ల తండ్రి గారైన ఇదునూరి వెంకన్న (జీప్ దస్ వెంకన్న గుండెపోటు తో మరణించగా వారి పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,ఉపసర్పంచ్ సింగం శ్రావణి - ప్రశాంత్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మేరాబోయిన రమేష్, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్ రిటర్డు కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి 8వ వార్డ్ సభ్యులు చల్లా విష్ణు రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కదురు సాంబయ్య,మూసినా శ్రీనివాస్ గౌడ్ బాల్నే ప్రశాంత్ రామరావు రాము పొట్లపెల్లి విరస్వామి తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, ఇదునూరి ప్రభాకర్ జన్నురవి మహమ్మద్ ఖాజా తదితరులు పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


# డి.వై.ఎఫ్.ఐ ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**● రంగుల హరివిల్లులా ముగ్గుల పోటీలు.. విజేతలుగా నిలిచిన మహిళలు.. ముగ్గులతో మురిపించిన మహిళా మణులు...!**










**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి 12:** మాడుగులపల్లి మండలం ఆగమోత్కూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శీను ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు కనువిందుగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీల్లో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ చేతివేళ్ల మ్యాజిక్‌ను ప్రదర్శించారు. చుక్కల ముగ్గులు, ముత్యాల ముగ్గులు మరియు రంగురంగుల రంగవల్లులతో వేదిక ప్రాంతమంతా శోభాయమానంగా మారింది. కేవలం సంప్రదాయ ముగ్గులే కాకుండా.. ప్రస్తుత సామాజిక అంశాలు, పర్యావరణ పరిరక్షణ మరియు దేశభక్తిని చాటిచెప్పేలా వేసిన థీమ్ ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మరుగున పడుతున్న మన సంప్రదాయ కళలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర అద్వితీయం. ఇలాంటి పోటీలు సృజనాత్మకతను వెలికితీస్తాయి అని కొనియాడారు. అనంతరం న్యాయనిర్ణేతలు ప్రతిభ ఆధారంగా విజేత లను ప్రకటించారు. ప్రథమ బహుమతి బొమ్మకంటి ఐశ్వర్య,ద్వితీయ బహుమతి అండెం మౌనిక, తృతీయ బహుమతి ఎల్లుట్ల యామిని, లకు అందజేశారు. ఈ ముగ్గుల పోటీలకు సహకరించిన దాతలు . ప్రథమ బహుమతి స్థానిక సర్పంచ్ అన్నం రేణుక యాదయ్య, ద్వితీయ బహుమతి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపతి ఊశయ్య, ప్రత్యేక బహుమతులు అందించినవారు పీపుల్స్ ఫస్ట్ ఎయిడ్స్ సెంటర్ మణికంఠ మెడికల్ ఓ జనరల్ స్టోర్స్ లక్ష్మయ్య అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళపై దాడి అమానుషం

**● బ్రాహ్మణ, అగ్రకుల అహంకార దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం ● అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మంకాల యాదగిరి**

**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 12:** దళిత మహిళపై దాడి అమానుషం దోషులను తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్ట్ చేయాలి.ఉన్నతాధికారుల, రాజకీయ అండదండలతో కేసు నీరు గార్చే ప్రయత్నండిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘశీ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాశీకాల యాదగిరి వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లోని మాదన్నపేటకు చెందిన దళిత మహిళ పరికి జోష్న తన ఫిషరీస్ ఆఫీసులో విధులు నిర్వహిస్తుండగా విధులకు ఆటంకం కలిగిస్తూ ఆమెపై దాడి చేసి కొట్టిన బ్రాహ్మణ అగ్రకులస్తురాలు గుండారపు చైతన్య పై చట్టరీత్యా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, దళిత మహిళ తనతో సమానంగా ఆఫీసులో విధులు నిర్వహించడాన్ని జీర్ణించుకోలేని అగ్రకుల అహంకారి దళిత మహిళలపై దాడి చేసి కొట్టడం సహించారాని నేరమని, ఆఫీసులో ఎవరి విధులు వారు నిర్వసించాలి, సక్రమంగా విధులు నిర్వహించని వారిపై ఉన్నతాధికారులకు తగు సమాచారం కంప్లైంట్ చేయాలి, భౌతికదాడి చేయాల్సిన అవసరం మేమిటని, స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాల అవుతున్న మనదేశంలో అగ్రకుల బ్రాహ్మణ మనువాద ఆలోచనలు, నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో తోటి మనుషులకు సమానత్వం ఇవ్వలేని పరిస్థితులు, మనిషిని మనిషిని గా చూసే పరిస్థితి లేదు, సదరు అగ్రకుల మహిళలకు ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు అధికంగా ఉండడం వలన కేసును నీరుగార్చి దళిత మహిళలకు అన్యాయం చేయాలనే యోచనలో పోలీస్ అధికారులు ప్రయత్నిస్తున్నారు, యిట్టి కేసు పై ఉన్నతాధికారులు,స్థానిక ఎమ్మెల్యే, మంత్రులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో విచారించి దళిత మహిళకు న్యాయం చేసి, ఇలాంటి భౌతిక దాడులు, కులాహంకార అంటరాని వ్యవస్థలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని, అట్టి దోషలను శిక్షించినట్లయితే జిల్లా వ్యాప్తంగా దశలవారీగా రాస్తారోకులు,నిరసనలు, ర్యాలీలు చేస్తామని, అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, భాస్కర్, ప్రసాద్, రఘు,అఖిల్,తిలక్, పసునూరి ప్రేమ్ కుమార్, ప్రణయ్, మైదశీ దేవిడ్, సిద్ధు,ఉదయ్, సలహాదారులు సూర్యారావు తదితరులు హాజరై తీవ్రంగా ఖండిస్తూ డిమాండ్ చేయడం జరిగింది.



# నూతన హెూటల్‌ను ప్రారంభించిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి


**● నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**





**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో మేడగొని తిలక్ వారి నూతన లక్ష్మిమెస్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ నాయకులు పొలిశెట్టి ప్రతాప్, తాటికాయ యాకయ్యలు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత



**తొలి అక్షరం:వలిగొండ, జనవరి, 12:** వలిగొండ మండల పరిధిలో సోమవారం ఈ రోజున వెలివేర్తి గ్రామానికి చెందిన సుంకోజు బిక్షపతి చారి మరణించారు , చాలా నిరుపేద కుటుంబం, సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి AJR ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి అన్న గారు 5000/-రూపాయలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో , వెలివేర్తి గ్రామ ప్రముఖులు, పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి మహా జాతరకి టీజీ ట్రిబ్యునల్ నెంబర్ ఘటికకు ఆహ్వానం



**తొలి అక్షరం/చెన్నారావుపేట జనవరి 12:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కేంద్రంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో మహా జాతర బ్రహ్మోత్సవాలు 13,14,15, 16 తేదీలలో జరిగే శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో మహాజాతర బ్రహ్మోత్సవాలకు మాజీ ఎంపీపీ తెలంగాణ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ ని ఆహ్వానించిన, లింగగిరి సర్పంచ్ మేడబోయిన రజిత కుమార్ మరియు ఆలయ కమిటీ ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్ మరియు లింగగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 12:**

మదర్ డెయిరీ చైర్మన్‌గా నియమితులైనా సందర్భంగా మర్యాదపూర్వకంగా మందడి ప్రభాకర్ రెడ్డి ని కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపిన రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి మాజీ జెడ్పీటీసీ పున్న జగన్మోహన్



## ఈదునూరి వెంకన్న (జిప్ వెంకన్న ) పార్థివదేహానికి నివాళులు అర్పించిన నెక్కొండ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ నందమూరి నగర్ వాస్తవ్యులు మాజీ 4వ వార్డ్ సభ్యులు ఇదునూరి దిలీప్ సందీప్ విష్ణు ల తండ్రి గారైన ఇదునూరి వెంకన్న గుండెపోటు తో మరణించగా వారి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ సొంటిరెడ్డి యమున రంజిత్ రెడ్డి ఉప సర్పంచ్ సింగం శ్రావణి 11వార్డ్ సభ్యులు మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరాపు శిరీష మాజీ ఎంపీటీసీ ఇదునూరి కరిష్మా తదితరులు పార్థివాదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లని చీజ్ చేసిన ఎస్ఐ కృష్ణయ్య




**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి:12:** మట్టి టిప్పర్ లు పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మాడ్గులపల్లి మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారు జామున మూడు గంటల సమయంలో మాడుగులపల్లి శివారులో TS05 UB 1103, TS05 UB 6477 ,TS12 UD 5518 నెంబర్ గల మూడు టిప్పర్లు రాగా, అట్టి వాటిని అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా అట్టి వాటిలో ఎర్ర మట్టి ఉండడం తో సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు. వాహన డ్రైవర్ లు రాపాని కృష్ణ, రాపాని శ్రీను, రాపాని మధు ల ఇట్టి మట్టిని ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇందుగుల నుండి మాడుగులపల్లికి తీసుకెళ్లి లాభార్జన పొందుతున్నారని ఎస్ ఐ తెలిపారు. అట్టి టిప్పర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

## ఘనంగా సీఎం కప్ 2025 -2026 టార్చ్ ర్యాలీ

**- నెక్కొండ తాసిల్దార్ వేముల రాజ్ కుమార్ , మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ జనవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొన్న మండల కేంద్రంలో సీఎం కప్పు 20025 -2026 టార్చ్ ర్యాలీ నెక్కొండ మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ నుంచి అగ్రికల్చర్ మార్కెట్ వరకు జరిగింది. ఇట్టి ర్యాలీలో తాసిల్దార్ , సబ్ ఇన్స్పెక్టర్ , మండల పంచాయతీ అధికారి , నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ , డిప్యూటీ తాసిల్దారు , గొట్లకొండ సర్పంచ్ , అలంకానిపేట సర్పంచ్ , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు అనధికారులు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరైనారు.



## మన ఊరు మన బలగం ఆత్మీయ సమ్మేళనంలో సర్పంచ్‌కి సన్మానం

**● రాజలింగల గ్రామంలో ఘన సన్మానం**





**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 13:** మన ఊరు మన బలవం ఆత్మీయ సమ్మేళనం ఏనుకూరు మండలం రాజు లింగాల గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగినది. రాజలింగాల ఎస్సీ కాలనీ ఉద్యోగులు కుటుంబాల కలయిక సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ దానసరి నవీన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రాజలింగాల గ్రామంలో ఇప్పటివరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించిన దాఖలాలు లేవని ఇలాంటి కార్యక్రమాన్ని ఒక ఎస్సీ కాలనీలో నిర్వహించడం ప్రథమమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాజలింగాలలో ఆత్మీయ సమ్మేళన పేరుతో గ్రామాల్లో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరిని ఈ కార్యక్రమాలు పిలిచి ఘనంగా సన్మానించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. మంచి ఉద్దేశంతో గ్రామంలో పుట్టి పెరిగిన పిల్లలు ఉన్నత స్థానంలో ఉన్న విద్యార్థులను రాజలింగాల ఎస్సీ కాలనీ వాసులు సగర్వంగా సన్మానించడం గొప్ప విషయమని. వారే ఈ గ్రామానికి ఆదర్శవంతులని సర్పంచ్ ఈ సందర్భంగా కొనియాడారు. 15 కుటుంబాల వారు ఎవరు చేయలని సాహసం చేసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసి 500 మందితో సమ్మేళనం ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగస్తులను మరియు ఉన్నత విద్యను అభ్యసించి విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు ముఖ్యంగా రాజలింగాల గ్రామం నుండి ఎస్సీ కాలనీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని శ్రీజ బొడ్డు ను దృశ్యాలువతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వెన్నెల ను ఘనంగా కాలనీవాసన అందరూ సన్మానించడం అభినందనీయమని అన్నారు . వీరితోపాటు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బోర్డు రఘు, కండక్టర్ బొడ్డు గోపాల్ రావు, కిన్నెర.ఆనందరావు, జైలు కానిస్టేబుల్ బొడ్డు నరసింహారావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈటె నాగయ్య,మన ఊరు మన బలగం టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం







**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 12:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోకామినేనివైద్యబృందం ఇతర వైద్యనిపుణులవైద్య బృందాలతో గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఉచితంగా అన్నిరకాల వైద్యపరీక్షలు చేశారు, సర్పంచ్ గర్దాస్ విక్రమ్ తన సొంత డబ్బులతో మందులు ఇప్పించారు. ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన ఎన్నికలహామీ అయిన సంవత్సరం లో రెండు సార్లు ఉచిత హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేస్తాను అనే హామీని నెరవేర్చారు. ఈ కార్యక్రమం లోఉపసర్పంచ్ నల్లస్వామి జయసుధ యువనాయకులు సింగణబోయిన గణేష్ , వార్డ్ మెంబెర్ లు సీనియర్ నాయకులు, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

## భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి. రవిచంద్ర

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 12:** రామన్నపేట మండలం లోని నిదానపల్లి శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ దిన దిన అభివృద్ధి చెందుతున్న మల్లన్న సన్నిధి నిత్యం భక్తులతో కల కలకలడుతూ కన్పించడం చాలా సంతోషం గా ఉంది అన్నారు రానున్న రోజుల్లో ఆలయం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుటున్న అని అన్నారు



## సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన గర్దాస్ విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం









**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 12:** ఇంద్రపాలనగరం గ్రామంలోకోరమండల్ ఇంటర్నేషనల్ కంపనీ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొన్నమహిళలకు ఉచితంగా ముగ్గు, రంగులు ఇచ్చి పోటీలు ప్రారంభించారు. ఉత్తమముగ్గులు వేసిన వారికి, ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు ఇచ్చారు. పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇచ్చారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, గంగిరెద్దులతో విన్యాసాలు, హరిదాస్ విన్యాసాలు, బోగిమంటలు వేసి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో,ఉపసర్పంచ్ నల్లస్వామి జయసుధ .వార్డ్మెంబెర్ లు,సీనియర్ నాయకులు,రైతులు, యువకులు, మహిళాసంఘాల అధ్యక్షురాలు, మహిళలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో వార్డులో అభివృద్ధి నిర్వహించిన ఐదవ వార్డు సభ్యులు జీడిముడ్ల శోభ కొండల్



**తొలి అక్షరం/చౌటుప్పల్ జనవరి 12:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో సొంత నిధులతో ఐదవ వార్డులో ఇచ్చిన మాట ప్రకారం గుంటలమయమైన రోడ్లను మట్టి పోయించి జెసిపి సహకారంతో లెవలింగ్ చేయించి ఇండ్ల చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించిన వార్డు సభ్యురాలు జీడిముడ్ల. శోభ కొండల్ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ ఉప సర్పంచ్ పకీరు. శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ ఊదరి శ్రీనివాస్ గ్రామ పెద్దలు గునుగంటి స్వామి కొంతం బుచ్చిరెడ్డి ఐతరాజు లక్ష్మయ్య ఐతరాజు శంకర్ బత్తుల రవీందర్ వట్టి లింగులు వల్లబోతు. నారాయణ ఊదరి లింగయ్య ఊదరీ. పోశయ్య పాల్గొని వారిని అభినందించినారు

## వివేకనంద ఆశయాలు... యువతకు మార్గదర్శకాలు..

**● న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్**

**● అకాడమీ అధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు**

**● ఆయన విగ్రహానికి నివాళులర్పించిన చిన్నారులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో మాస్టర్ అహ్మద్ ఖాన్ నేతృత్వంలో కుంగ్ ఫు విద్యార్థులు ఫరూక్ నగర్‌లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. స్వామి వివేకానందుడి ఆశయాలు నేటి యువతకు దిక్సూచి వంటివని కొనియాడారు. దేశాభివృద్ధిలో యువశక్తి కీలక పాత్ర పోషిస్తుందని, వివేకానందుడి బోధనలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. క్రమశిక్షణ, దేశభక్తిని అలవర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన విద్యార్థులకు, చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఆమె గళం..
# నియంతలకు సింహస్వప్నం

**• జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి • మీర్పేట్‌లో ఘనంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ జన్మదిన వేడుకలు • కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన చల్లా నరసింహారెడ్డి,తీగల కృష్ణారెడ్డి • కాంగ్రెస్ శ్రేణుల మిఠాయిల పంపిణీ.. బాణసంచా సందడి**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి12:** ప్రజా సమస్యలపై ఆమె గళం..నియంతలకు సింహస్వప్నం అని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టియుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత, వైనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంకా గాంధీ వాద్రా జన్మదిన వేడుకలు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం అంబరాన్నంటాయి.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర టియుఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తాలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి, బాణసంచా కాల్చి పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు.ప్రియాంకా గాంధీ కేవలం ఒక నాయకురాలు మాత్రమే కాదు, కోట్లాది మంది భారతీయుల ఆశ కిరణం అని కొనియాడారు.ఇందిరమ్మ ఆశయాలను పుణికిపుచ్చుకుని,పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న ధీరవనిత ప్రియాంకా గాంధీ అని అన్నారు.వైనాడ్ ఎంపీగా ఆమె పార్లమెంట్‌లో అడుగుపెట్టడం దేశ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయం అని ఉద్ఘాటించారు.మహిళల సాధికారత కోసం, నిరుద్యోగుల గొంతుకగా ఆమె చేస్తున్న కృషి అనన్యం అని అన్నారు.రాహుల్ గాంధీ కి వెన్నుదన్నుగా ఉంటూ, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆమె చేస్తున్న పోరాటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు. **తరలివచ్చిన నేతలు.. సందడిగా మారిన మీర్పేట్:** ఈ వేడుకల్లో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల ప్రియాంక గాంధీకి ఉన్న నిబద్ధత పార్టీని గెలుపు తీరాలకు చేరుస్తుందని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అమరేంద్ర రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్, మీర్పేట్ మాజీ కార్పొరేటర్ శ్రీ కవిత బాల్ రెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ సంతోష్, మీర్పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి,మహిళా నాయకురాళ్లు పద్మ,అరుణ దేవి,గంగమ్మ, సోషల్ మీడియా కన్వీనర్ సిద్దేశ్వర్ చారి,శేఖర్ రెడ్డి, పరుశరామ్, సుభాష్ రెడ్డి, మురళి గౌడ్, సైదులు యాదవ్, సుధాకర్ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కోళ్ల రామకృష్ణ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 12:** మదర్ డైరీ చైర్మన్ గా మందడి ప్రభాకర్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులుఉత్త టూరు సర్పంచ్ కోళ్ల రామకృష్ణ ఉప సర్పంచ్ జెట్టి కృష్ణ పాల సొసైటీ అధ్యక్షులు దాసరి దాసరి లింగయ్య నీలమ్మ ప్యాడ్ సెక్రటరీ జెట్టి లింగస్వామి జెట్టి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వెలిజర్లలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**• హాజరైన గ్రామ సర్పంచ్, వివేకానంద యూత్ సభ్యులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** ఫరూఖ్‌నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు వివేకానంద యూత్ అధ్యక్షుడు గొర్ల శేఖర్ యాదవ్ పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్‌తో పాటు ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు, బీఎస్పీ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ దొడ్డి శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సభను ఉద్దేశించి సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ...యువత స్వామి వివేకానంద ఆశయ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. నేటితరం యువత తీవ్రమైన పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కొందరు యువత పెడదారులు, వ్యసనాల వైపు మళ్లుతున్న పరిస్థితి ఆందోళనకరంగా మారిందని అన్నారు. అటువంటి యువతను గాడిలో పెట్టేందుకు త్వరలో గ్రామ సమక్షంలో చర్చలు జరిపి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, వారిలో చైతన్యం, అవగాహన కల్పించే దిశగా కఠినమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.అదేవిధంగా పాఠశాలల్లో స్వామి వివేకానంద జీవితం, ఆయన బోధనలు ప్రతి విద్యార్థికి చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.నేటి తరం యువతరానికి స్వామి వివేకానంద ఐకాన్ స్టార్‌గా నిలిచారని, ఆయన సేవలు భారతదేశానికి ఆధ్యాత్మికత, ఆత్మవిశ్వాసం, ధర్మబద్ధ జీవనానికి దిశానిర్దేశం చేస్తున్నాయని అన్నారు.యువతకు ఐకాన్ స్టార్ స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు గొర్ల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ... యువతకు నిజమైన స్ఫూర్తి స్వామి వివేకానందేనని, యువతే దేశానికి వెన్నెముక అని తెలిపిన మహనీయుడని ఆయన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ...చికాగో వేదికగా భారతదేశ సనాతన ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. నేటి ఆధునిక సమాజంలో యువత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, స్వామి వివేకానంద సూక్తులను అనుసరిస్తూ ముందుకు సాగితే తప్పకుండా విజయాలు సాధించగలరని అభిప్రాయపడ్డారు.స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత విద్య, క్రీడలు, ఉపాధి, సేవా రంగాల్లో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహం, సహకారంతో ఇతరులకు సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు.మెరుగైన సమాజ హితం కోసం సమాజ సేవలో భాగస్వాములు కావాలని, వివేకానందుడి ఆశయ అడుగుజాడల్లో నిరంతరం ముందుకు సాగాలని కోరారు.'లే మేలుకో నీ లక్ష్యం చేరే వరకు విశ్రమించకూ' అంటూ యువతను భుజం తట్టి లేపిన మహనీయుడిగా స్వామి వివేకానంద యువతకు ఐకాన్ స్టార్‌గా నిలిచారని యూత్ సభ్యులు పేర్కొన్నారు. నేటి యువతరానికి ఆయన సూక్తులు జీవన మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అభివర్ణించారు. ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ అనిమి అఖిల్ గౌడ్ మహేష్ యాదవ్ వినయ్ నరేష్ ప్రదీప్ శ్రీశైలం శివ సందీప్ మహేష్ నరేష్ ఆంజనేయులు రాఫీక్ ప్రభాకర్ శ్రీనాథ్ రెడ్డి శ్రీధర్ రెడ్డి మహేందర్ రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఆదర్శాలతో యువత ముందుకు సాగాలి: అందె మహేశ్వర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో టీఆర్ఎస్ యువ నాయకుడు అందె మహేశ్వర్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని రైతు కాలనీ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందె మహేశ్వర్ మాట్లాడుతూడస్వామి వివేకానంద బోధనలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన ఆదర్శ మార్గంలో నడిచినప్పుడే సమాజంలో సార్థకమైన మార్పు సాధ్యమవుతుందన్నారు.యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించాలనే సందేశాన్ని వివేకానంద ఇచ్చారని గుర్తు చేశారు.యువత స్వశక్తిపై విశ్వాసం పెంపొందించుకోవాలని, కష్టపడే తత్వం అలవర్చుకోవాలని, విద్యతో పాటు విలువలను కూడా జీవితంలో అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. వివేకానందుని ఆలోచనలు ప్రతి ఒక్కరి జీవితంలో స్ఫూర్తినింపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు సాయి ప్రకాష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో 28వ వార్డు బీసీ సేన అధ్యక్షురాలుగా జంగం చంద్రకళ

**నియామక పత్రాన్ని అందించిన బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి**

**గ్రామ గ్రామాన బీసీ సేనను బలపరుస్తాం: నియోజకవర్గ ఇన్చార్జ్ జయ శ్రీకాంత్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్ టౌన్‌లో బీసీ మహిళల సంఘటిత శక్తి మరింత బలపడుతోంది. జాతీయ బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను ఆదేశాల మేరకు బీసీ సేన షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కమ్మరి సరస్వతి నేతృత్వంలో షాద్‌నగర్ టౌన్ 28వ వార్డు, గాంధీనగర్ కాలనీలో బీసీ సేన మహిళా కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మహిళా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వార్డు అధ్యక్షురాలిగా జంగం చంద్రకళ,ఉపాధ్యక్షురాలిగా వర్కాల రేఖ,కార్యదర్శిగా రెడ్డి శారద,ప్రధాన కార్యదర్శిగా ఎస్. మంజుల,కోశాధికారిగా సొల్లేటి అనురాధ,ఉపకోశాధికారిగా రాములమ్మను నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జయ శ్రీకాంత్ మాట్లాడుతూ...బీసీ సేన ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం షాద్‌నగర్ టౌన్‌లో ప్రతి వార్డులో మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తూ... బీసీ మహిళల్లో రాజకీయ, సామాజిక చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.మహిళల భాగస్వామ్యం పెరిగితే బీసీ ఉద్యమం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. బీసీ మహిళలు ఐక్యతతో ముందుకు సాగితే హక్కుల సాధన మరింత సులభమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ టౌన్ కార్యదర్శి పద్మ, మూడవ వార్డు అధ్యక్షురాలు కే. శారదతో పాటు బీసీ సేన మహిళలు పాల్గొన్నారు.

## రామన్నపేట ఉపసర్పంచ్ మోటే రమేష్‌కి సన్మానం

**తొలి అక్షరం/ రామన్నపేట జనవరి 12:** హైదరాబాద్ లోని సుదరయ్య విజ్ఞాన కేంద్రం లో కురుమ యువ చైతన్య కమిటీ ఆధ్వర్యంలో జరిగినటువంటి నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ ఉప్ప సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ గద్వాల్ మాజీ జడ్పీ చైర్మన్ సరిత కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా వీరి చేతుల మీదుగా రామన్నపేట మేజర్ గ్రామపంచాయతి ఉప సర్పంచ్ మోటే. రమేష్ కి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది బండ లింగస్వామి, మోటే. మహేష్, సిందం వేణు, మధు తదితరులు పాల్గొన్నారు



## సంక్రాంతి 'నూనె' మంట: పేదోడి కడుపు కోత.. పండుగ పూట

**బాణలి ఎక్కని పిండివంటలు: చుక్కలు చూపిస్తున్న వంటనూనె ధరలు.**

**రూ. 300 కూలి.. రెండు ప్యాకెట్లు కూడా రాని వైనం: సామాన్యుడి బతుకు భారతం.**

**కూటమి పాలనలో 'ధరల' వేట: పండుగ సంతోషాన్ని ఆవిరి చేస్తున్న ప్రభుత్వ నిర్లక్ష్యం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 12:** తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సందడి మొదలైంది. కానీ, ఆ సంతోషం పేదవాడి ఇంటి గడప దాటడం లేదు. వంటింట్లో వంటనూనె మంట పుట్టిస్తోంది. ఒకప్పుడు వేడివేడి అరిసెలు, కరకరలాడే సకినాలతో గమగమలాడే పల్లెలు.. నేడు ధరల భయంతో వెలవెలబోతున్నాయి. నూనె డబ్బా వైపు చేయి వేయాలంటేనే సామాన్యుడి వెన్నులో వణుకు పుడుతోంది. పండుగ పూట పిండివంటల ఘుమఘుమలు కాస్తా, ధరల భారంతో కన్నీటి గాథలుగా మారుతున్నాయి **.తారాజువ్వల్లా ధరలు.. దిక్కుతోచని స్థితిలో పేదలు!** మార్కెట్‌కు వెళ్తే సామాన్యుడికి పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఒకవైపు పప్పుల ధరలు ఆకాశంలో విహరిస్తుండగా, మరోవైపు వంటనూనె ధరలు పోటీపడి మరీ పెరుగుతున్నాయి. రోజంతా ఎండనక వాననక కష్టపడితే వచ్చే రూ. 300 కూలి, కనీసం రెండు లీటర్ల నూనె ప్యాకెట్లు కొనడానికి కూడా సరిపోవడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. "పిల్లలకు పండుగ పిండివంటలు చేసి పెట్టలేమా?" అన్న పేద తల్లి ఆవేదన అరణ్య రోదనగానే మిగిలిపోతోంది. **ప్రజల ఆవేదన!** కూటమి ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత నిత్యావసరాల ధరలు అదుపుతప్పాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ధరల నియంత్రణపై పాలకులకు పట్టింపు లేకపోవడంతో వ్యాపారుల ఆకలి రాజ్యమేలుతోంది. మార్కెట్ ధరలను పర్యవేక్షించాల్సిన యంత్రాంగం నిద్రపోతుండటంతో, సామాన్యుడి జేబుకు చిల్లు పడుతోంది. పండుగ పూట ప్రజలకు ఊరటనివ్వాల్సిన ప్రభుత్వం, ధరల పెరుగుదలను గాలికొదిలేయడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. **కనికరించని కాలం.. కఠినమైన ధరలు!** ఈ సంక్రాంతి పేదల పాలిట శాపంగా మారుతోంది. సంతోషంగా జరుపుకోవాల్సిన పండుగ, భారంగా మారుతుంటే దిక్కుతోచని స్థితిలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, మార్కెట్లో జోక్యం చేసుకుని ధరలను అదుపు చేయక పోతే.. పేదవాడి ఇంట సంక్రాంతి వెలుగులు. కరువు **తాడూరి సంపత్**



# ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదన ప్రభుత్వానికి విజ్ఞప్తి

**• ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి పత్తిపాక తిరుపతి చారి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 12:** నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఏడీసీ పత్తిపాక తిరుపతి చారి ఆవేదన వ్యక్తం చేశారు.2017 నుంచి రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు రావాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి బెనిఫిట్లు ఇప్పటికీ అందలేదన్నారు.ఇది ఒక్కరి సమస్య కాదని, రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు ఇదే పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.వృద్ధాప్యంలో మందులు, కుటుంబ అవసరాలకు డబ్బుల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.చాలా మంది అప్పుల భారంతో మానసిక వేదన అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దశాబ్దాల పాటు సంస్థకు సేవలందించిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మానవీయంగా స్పందించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు.ప్రత్యేక నిధులు కేటాయించి రిటైర్డ్ ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించాలని అన్నారు.లేనిపక్షంలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని అన్నారు.

# మాయావతి జన్మదిన వేడుకలకు షాద్‌నగర్ వేదిక

**జనవరి 15న భారీ బహుజన సమ్మేళనం**

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న బీఎస్పీ నేషనల్ కోఆర్డినేటర్ అత్తార్ సింగ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** బడుగు, బలహీన, దళిత వర్గాల హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాడుతున్న బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి 70వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర శాఖ సిద్ధమైంది. ఈ సందర్భంగా జనవరి 15, 2026న షాద్‌నగర్ పట్టణంలో భారీ బహుజన సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ వెల్లడించారు.సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని సాయి రాజా కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మాయావతి జన్మదిన వేడుకలను రాజకీయ చైతన్య వేదికలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను ఆరు జోన్లుగా విభజించి, ప్రతి జోన్ కేంద్రంగా భారీ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఆరు జోన్లుగా రాష్ట్ర విభజనఉమ్మడి మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలను ఒక జోన్‌గా,ఉమ్మడి నల్గొండ హైదరాబాద్ రెండో జోన్‌గా,ఖమ్మం వరంగల్ మూడో జోన్‌గా,కరీంనగర్ సిద్దిపేట నాలుగో జోన్‌గా,నిజామాబాద్ మెదక్ ఐదో జోన్‌గా,ఆదిలాబాద్ ఆరో జోన్‌గా విభజించినట్లు తెలిపారు.ఈ జోనల్ సమావేశాల్లో తొలి సమావేశంగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌రంగారెడ్డి జిల్లాల బహుజన సమ్మేళనాన్ని జనవరి 15న షాద్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ముఖ్య అతిథిగా అత్తార్ సింగ్‌ఈ భారీ సమావేశానికి బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి తరపున బీఎస్పీ నేషనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఇబ్రహీం శేఖర్ స్పష్టం చేశారు. రెండు జిల్లాలకు చెందిన బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.బహుజన శక్తి ప్రదర్శనగా సభ మాయావతి జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా,బహుజన వర్గాల ఐక్యత,రాజకీయ హక్కుల అవగాహన,భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ సమావేశం నిలవనుందని ఆయన పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలోమహబూబ్‌నగర్ జిల్లా జోనల్ కోఆర్డినేటర్ అంతటి నాగయ్య,నాగర్‌కర్నూలు జిల్లా జోనల్ కోఆర్డినేటర్ బండి పృథ్వీరాజ్,నారాయణపేట జిల్లా జోనల్ కోఆర్డినేటర్ జుట్ల నరేందర్, నాగర్‌కర్నూలు జోనల్ ఇన్‌చార్జ్ మిద్దె శివప్రసాద్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ దొడ్డి శ్రీనివాస్,బోనసి రామచందర్, శ్రీ కళ్యాణ్, సయ్యద్ అన్వర్, గుల్ల శ్రీనివాసు ముదిరాజ్, బాలయ్య, శ్రీనివాస్ తదితర బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

**• గంగన్నగూడలో జయంతి వేడుకలు**





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 12:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గంగన్నగూడ గ్రామంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చిట్టెం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ గర్వకారణమైన మహనీయుడు స్వామి వివేకానంద అని, దేశ యువతకు స్ఫూర్తినిచ్చిన మహాపురుషుడని అన్నారు. యువత ఆయన ఆశయాల దిశగా నడవాలని సూచించారు.సర్పంచ్ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ... స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలిపారు.అతి పిన్న వయసులోనే భారతదేశ ప్రతిష్టను ప్రపంచానికి చాటిన వ్యక్తి వివేకానంద స్వామి అని అన్నారు. యువత తలచుకుంటే సాధించలేనిదేమీ లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగన్నగూడలో రానున్న రోజుల్లో హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె హనుమంత్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక లావాదేవీలలో రౌడీ షీటర్ దారుణ హత్య

**• పక్కా ప్రణాళికతో మద్యం మత్తులో ఘాతుకం • కొత్తూరు శివనగర్ కాలనీలో సంచలన ఘటన • 24 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు • షాద్‌నగర్ జోన్ ఫ్యూచర్ సిటీ డీసీపీ శిరీష వెల్లడి**



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 12:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్ కాలనీలో ఆదివారం రాత్రి ఓ రౌడీ షీటర్ మాధవ్ బిరాధర్ (27) ను పక్కా ప్రణాళికతో హతమార్చిన ఘోర ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు నిందితులతో ఆర్థిక లావాదేవీల కారణంగా మరియు వ్యక్తిగత అనుమానాల వల్ల హత్యకు గురయ్యాడు.షాద్‌నగర్ జోన్ ఫ్యూచర్ సిటీ డీసీపీ శిరీష సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు.మాధవ్‌ను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బీర్లు, మద్యం తాగించి మత్తులో ఉన్న సమయంలో బీర్ బాటిళ్లు, కత్తులతో దాడి చేశారు. దాడి వెంటనే మృతిచెందాడు.మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి 24 గంటల్లోనే నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఎ 1 మహమ్మద్ ఓవైద్ (21),ఎ2 మహమ్మద్ ఇర్ఫాన్ (19),ఎ3 నాసిర్ పాషా (19),ఎ4 షేక్ సోహెల్ (25) నిందితుల నుండి అయుధాలు, మృతుడి వ్యక్తిగత వస్తువులు సేకరించి నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# యువతను ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే శంకర్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

**• విన్నర్ జట్టుకు రూ.25,000 రన్నర్‌కు రూ.15,000 బహుమతులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట అభిమానులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పట్టణంలోని మినీ స్టేడియంలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. పోటీలకు ఎమ్మెల్యే స్వయంగా శ్రీకారం చుట్టి బ్యాట్ పట్టి యువతను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు యువతను క్రమశిక్షణతో పాటు ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని తెలిపారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు.నియోజకవర్గ జట్ల మధ్య జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో విజేత జట్టుకు రూ.25 వేల రూపాయలు, రన్నర్‌కు రూ.15 వేల రూపాయల నగదు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు వెల్లడించారు. ఈకార్యక్రమంలో పలువురు నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

# హాజీపల్లి గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకున్న సందర్భంగా వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో రక్తదాన శిబిరం మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన షాద్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జయశ్రీకాంత్, టౌన్ ఇంచార్జ్ కమ్మరి సరస్వతి, పాల్గొన్నారు.సభను ఉద్దేశించి జయశ్రీకాంత్ మాట్లాడుతూ...ఆత్మవిశ్వాసం, ఆత్మశక్తి, ఆత్మనిగ్రహం మూడు గుణాలు యువత జీవితంలో అత్యంత అవసరమని, వీటిని అలవర్చుకోవడం వల్లనే వ్యక్తి విజయాన్ని సాధించగలడని గుర్తు చేశారు. స్వామి వివేకానంద బోధనలతోనే మనం సవాళ్లను ఎదుర్కోవడం,లక్ష్యాన్ని సాధించడం నేర్చుకోవాలని ఉద్దేశ్యపూర్వకంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెం కుమార్, డిప్యూటీ సర్పంచ్ ఇస్నాటి గంగాధర్, వార్డు సభ్యులు అనిత, మహేందర్, ప్రశాంత్, విష్ణు, సింగారం శ్రీనివాస్, బీసీ సేన నాయకులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతం..

**ఇసుకేస్తే రాలనంత జనం..**

**సీఎం సీఎం అంటూ పెద్ద ఎత్తున కార్యకర్తల నినాదాలు..**

**జన సందోహంలో కాన్వాయ్ నుండే అంజన్న ఎక్కడ అంటూ దగ్గరికి తీసుకున్న కేటీఆర్.**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ బైపాస్ కేశంపేట రోడ్డులో మహబూబ్నగర్ వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు షాద్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆరు మండలాల నుండి పట్టణం నుండి ఇసుకేస్తే రాలనంత కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు ఆ ప్రాంతమంతా జనసంద్రోహంతో మారిపోవడంతో కాన్వాయ్ నుండే కేటీఆర్ అంజన్న ఎక్కడ అంటూ దగ్గరికి తీసుకున్నారు ఇంతలోనే కార్యకర్తలు పెద్ద ఎత్తున సీఎం సీఎం అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా కేశంపేట మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కేవలం ఒక్క చిన్న పాటి మెసేజ్ తోనే కేటీఆర్ కు స్వాగతం పలికేందుకు కార్యకర్తలు ఇంత పెద్ద ఎత్తున వస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను ఎంత మేరకు మోసం చేస్తుందో అర్థమవుతుందన్నారు ఇది బహిరంగ సభ కాదన్నారు కేవలం కేటీఆర్ గారికి స్వాగతం పలికేందుకే ఒక్క మెసేజ్ ద్వారా ఇంత పెద్ద ఎత్తున జనసందోహంతో నిండిపోయిందన్నారు భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.



# ప్రజావాణికి 54 ఫిర్యాదులు

**- సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 54 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి వినిపిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని, పెండింగ్ లేకుండా నిరంతర పరిశీలన చేపట్టాలని ఆదేశించారు.అందిన దరఖాస్తుల్లో రెవెన్యూ శాఖకు 27, ఇతర శాఖలకు 27 ఉండగా మొత్తం 54 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్‌లో బీసీ జనసేన కమిటీలు



**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 12:** షాద్ నగర్ టౌన్ లో 4వ వార్డులో వార్డ్ కమిటీ జాతీయ అధ్యక్షులు కత్తి శేకరప్ప ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు టౌన్ ఇన్చార్జ్ కాటం భాగ్యలక్ష్మి గౌడ్ ఆధ్వర్యంలో వార్డు కమిటీ వేయడం జరిగిందనీ స్రవంతి రాజ్ రంగారెడ్డి జిల్లా మహిళా అధికారప్రతినిధి తెలిపారు. గౌరవ అధ్యక్షురాలు: పలుస విజయలక్ష్మి అధ్యక్షురాలు: తాటికొండ అణీశ్వరి ఉపాధ్యక్షురాలు: మందడి జ్యోతి కార్యదర్శి: ఘనముని వెన్నెల ప్రధాన కార్యదర్శి: మంగ అన్నపూర్ణ సహాయక కార్యదర్శి: సిరిసిన్ని సుగుణ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

**- అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు**

**తొలి అక్షరం/కడప జనవరి 12:-** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అదనపు ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు సోమవారం “ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలతో అదనపు ఎస్పీ మాట్లాడి వారి ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు.

# క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు

- గ్రామీణ యువతకు క్రీడల్లో అవకాశం కల్పించాలని కోరిన ప్రజా ప్రతినిధులు
- సరైన నైపుణ్యాలు లేక వెనకబడి పోతున్నారని వెల్లడి
- సానుకూలంగా స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి అవకాశాల కల్పనపై హామీ





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 12:** హైదరాబాద్ లోని మినిస్టర్స్ ఛాంబర్స్ లో ఫరూఖ్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్‌తో పాటు ఏలికట్ల సర్పంచ్ వాకిటి నవకిరణి బుడ్డ నర్సింహా ముదిరాజ్, రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, దేవునిపల్లి సర్పంచ్ కుర్వ లలిత మల్లేష్, చేగురు సర్పంచ్ మంకల శ్రీశైలం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్ ముదిరాజ్, నర్సింహ ముదిరాజ్ తదితరులు క్రీడా శాఖ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామీణ యువతకు క్రీడా రంగంలో అవకాశాలు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ స్థాయిలో క్రీడా మైదానాల అభివృద్ధి,యువతకు శిక్షణా కేంద్రాల ఏర్పాటు, క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే విధానాలు అమలు చేయాలని వారు కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వసతులు, మార్గనిర్దేశం లేక వెనుకబడుతున్నారని పేర్కొంటూ, పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచులు విజ్ఞప్తి చేశారు.దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ,గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# షాద్ నగర్ చౌరస్తా రోడ్డు విస్తీర్ణం గురించి కలెక్టరేట్ ప్రజావాణిలో వినతి పత్రం


- వినతి పత్రం ఇచ్చిన ఆర్.ఎన్. రాము, డాక్టర్. మాతాశ్రీ జానకమ్మ




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** షాద్ నగర్ చౌరస్తాలో నెలకొన్న రోడ్డు విస్తీర్ణం పై ఈరోజు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి వెంటనే రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిందిగా కోరడం జరిగిందని పట్టణానికి చెందిన ఆర్. ఎన్. రాము, మాతాశ్రీ జానకమ్మ తెలిపారు. ఎంతోమంది అమాయకులు బలి అవుతున్న నేపథ్యంలో ఎంతోమంది కుటుంబాలు వీధిన పడి దుర్భర స్థితిలో జీవిస్తున్నారు కావున వీటన్నింటికీ స్వస్తి పలికి రోడ్డు విస్తీర్ణం త్వరగా చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆర్.ఎన్. రాము, డాక్టర్. మాతాశ్రీ జానకమ్మ, టి.లక్ష్మి, చిన్నారి శ్వేత పాల్గొన్నారు ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలియజేస్తానని అదేవిధంగా త్వరలో వీటిపై చర్య తీసుకుంటానని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో భేటీ అయినా సర్పంచ్ కృష్ణ వేణి హరి నాయక్

- గిరాయిగుట్ట తాండకు రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు
- రేపు ఉదయం శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 12:** ఫరూఖ్ నగర్ మండలము గిరాగుట్ట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవేణి హరినాయక్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకరన్న తో భేటీ అయ్యారు గిరాయిగుట్ట తండా కు రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ రేపు ఉదయము 10 గంటలకు కంసాన్ పల్లి నుంచి గిరాయి గుట్ట తండా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు బీటి రోడ్డు మంజూరు అయినందున బీటీ రోడ్డు యొక్క శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించడానికి వచ్చానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి నాయక్ కంసాన్ పల్లి మాజీ ఎంపిటిసి తుఫాకుల శేఖర్ గిరాయి గుట్ట ఉప సర్పంచ్ రాజు నాయక్ వార్డ్ సభ్యులు సరిత కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గిరాయగుట్ట తండా గ్రామ పంచాయతీ పెద్దలు మాజీ సర్పంచ్ లు మాజీ ఉపసర్పంచ్ లు మరియు వార్డు సభ్యులు తండా పెద్దలు యువకులు మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు మనవి చేశారు.

# ఇక రిజర్వేషన్ తరువాయి

**మున్సిపల్ ఓటర్ల తుది జాబితా విడుదల**

**28వార్డులకు గాను 53403 మంది ఓటర్లు**

**మహిళా ఓటర్లు 26723 ఉండగా,26679 పురుషుల ఓటర్లు**

**ఈసారి మహిళా చైర్మన్ అవకాశం?**

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 12:**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో షాద్ నగర్ పట్టణంలో ఓటర్ల తుది జాబితాను ప్రకటించారు.మున్సిపల్? కమిషనర్? సరితా రెడ్డి ఓటర్ల ఫొటోలతో కూడిన జాబితాను మున్సిపాలిటీలో సోమవారం సిబ్బందితో కలసి తుది జాబితాను విడుదల చేశారు. మున్సిపాలిటీలో 28వార్డులకు గాను 53403 మంది ఓటర్లు ఉండగా,ఇందులో మహిళా ఓటర్లు 26723,



పురుషుల ఓట్లు 26679 ఉన్నారు.

కాగా,7వార్డులో 3724 ఓటర్లు ఉండగా,అందులో మహిళలు 1764,పురుషులు 1969మంది ఓటర్లు ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.అయితే దీన్ని బట్టి చూస్తే ఈసారి కచ్చితంగా మహిళకు చైర్మన్ పదవి దక్కే అవకాశం లేకపోలేదు.ఇక రిజర్వేషన్ వివరాలు విడుదల చేయడమే తరువాయి.

# కనువిందుగా రంగవల్లులు.. బోడుప్పల్‌లో ముగ్గుల పోటీలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి12:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లోని సత్తిరెడ్డి కాలనీలో సోమవారం ముగ్గుల పోటీలు వైభవంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు ముత్యం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు, యువతులు తమ నైపుణ్యంతో కాలనీ వీధులను రంగురంగుల రంగవల్లులతో అలంకరించారు.మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే సంక్రాంతి ప్రాముఖ్యతను చాటుతూ మహిళలు తీర్చిదిద్దిన ముగ్గులు చూపరులను కట్టుకున్నాయి. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.పోటీలో ప్రతిభ కనబరిచిన శిరీష ప్రథమ బహుమతి గెలుచుకోగా, దొంతు రాణి ద్వితీయ, మౌనిక తృతీయ



బహుమతులను కైవసం చేసుకున్నారు. విజేతలకు కాలనీ అధ్యక్షులు ముత్యం రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రెటరీ రాంబాబు, సభ్యులు రవీందర్, రాఘవ, వెంకటేశం, శ్రీకాంత్, తిరుపతి, మాధవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టీడీఏ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి దామోదర

- వైద్య సేవల్లో డయాగ్నస్టిక్స్ పాత్ర కీలకం : మంత్రి వెల్లడి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి12:** రాష్ట్రవ్యాప్తంగా డయాగ్నస్టిక్స్ రంగంలో సేవలందిస్తున్న నిపుణులందరూ ఐక్యంగా ఉండి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ అసోసియేషన్ (టీడీఏ) రూపొందించిన 2026 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యాధి నిర్ధారణ పరీక్షలు వైద్య రంగంలో అత్యంత కీలకమని, సరైన సమయంలో నాణ్యమైన పరీక్షలు నిర్వహించడం వల్ల రోగులకు ప్రాణాపాయం తప్పుతుందని పేర్కొన్నారు. టీడీఏ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం టీడీఏ రాష్ట్ర అధ్యక్షులు మట్టిపల్లి రమేష్ మాట్లాడుతూ..



డయాగ్నస్టిక్స్ రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నట్లు తెలిపారు. అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మంత్రికి వివరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరెళ్ల హనుమంతుతో పాటు తిరుపతి, బండి లింగరాజు, మాధవన్, రాజు నాయక్, పృధ్వి నాయక్, సత్యం, క్రాంతి కుమార్, ఆంజనేయులు, శ్రీనివాస్, నర్సింలు, రమేష్, రాజలింగం,వివిధ జిల్లాల నుంచి వచ్చిన టీడీఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శిల్పకళా సౌరభం..రామప్ప అద్భుతం

- కాకతీయ వైభవానికి సజీవ సాక్ష్యం.. ములుగు జిల్లా -పాలంపేటలో కొలువుదీరిన అపురూప శిల్ప సంపద
- ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి12:**

కాలం మారినా.. శతాబ్దాలు గడిచినా.. చెక్కుచెదరని కాకతీయుల శిల్పకళా చాతుర్యం నేటికీ ప్రపంచాన్ని విస్మయానికి గురిచేస్తూనే ఉంది. ములుగు జిల్లా పాలంపేటలోని రామప్ప (రుద్రేశ్వర) ఆలయం కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు, అది తెలుగు జాతి గర్వించదగ్గ సాంకేతిక, కళాత్మక అద్భుతం.

**రామప్ప శిల్పి పేరే ఆలయ నామం:**

సాధారణంగా ఆలయాలకు అక్కడ కొలువుదీరిన దైవం పేరు ఉంటుంది. కానీ, ఈ ఆలయాన్ని అణువణువూ తన మేధస్సుతో తీర్చిదిద్దిన మహా శిల్పి రామప్ప జ్ఞాపకార్థం ఆయన పేరే స్థిరపడిపోయింది. సుమారు 40 ఏళ్ల పాటు శ్రమించి, రాతిని సైతం కవిత్వంగా మార్చిన రామప్ప ప్రతిభకు ఈ కట్టడం ఒక నిలువెత్తు నిదర్శనం.

**సేనాని సంకల్పం.. రాజు ప్రోత్సాహం:**

ఈ అపురూప నిర్మాణానికి పునాది వేసింది కాకతీయ చక్రవర్తి గణపతిదేవుడి కాలంలో ఆయన ప్రధాన సేనాని అయిన రేచర్ల రుద్రుడు. క్రీ.శ. 1213లో ఆయన ఈ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. గణపతిదేవుడి దూరదృష్టి, కళల పట్ల ఆయనకున్న అపారమైన అనురాగం వల్లనే ఇంతటి మహత్తర కార్యం సాకారమైంది.

**సాంకేతిక పరిజ్ఞానం.. అచంచల దృఢత్వం,: తేలియాడే ఇటుకలు:**


ఈ ఆలయ గోపురాన్ని నీటిపై తేలే అత్యంత తేలికపాటి ఇటుకలతో నిర్మించడం ఆనాటి ఇంజనీరింగ్ అద్భుతం.

**శాండ్‌బాక్స్ విధానం:**

భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ పొందేలా 'శాండ్‌బాక్స్ (ఇసుక తిన్నె) సాంకేతికతను వాడటం వల్లనే, ఎన్నో దాడులు జరిగినా ఆలయం నేటికీ అచంచలంగా నిలిచింది.

**సజీవ శిల్పాలు:**

నల్లరాతిపై చెక్కిన నర్తకీమణుల శిల్పాలు (మదనికలు), వాయిద్యకారుల విగ్రహాలు సజీవంగా ఉన్నట్లు భ్రమింపజేస్తాయి.ఎన్నో దండయాత్రలను, ప్రకృతి కల్లోలాలను తట్టుకుని నిలబడిన ఈ రుద్రేశ్వరాలయం, 2021లో యునెస్కో గుర్తింపు పొందడం ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని గడించింది. ఇది మన పూర్వీకుల జ్ఞానానికి, మన సంస్కృతికి దక్కిన అరుదైన గౌరవం.



-ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వరరావు

# కథ చిన్నదే అయినా..కథనం అద్భుతం

## ప్రేక్షకులను సరదా పట్టించిన మనశంకర వరప్రసాద్

సాధారణంగా చిరంజీవి సినిమా అంటే .ఓష్..దానికి తోడు ప్రత్యేక పాత్రలో వెంకటేశ్ తోడయ్యాడు. ఇంకేముందీ.. అంచనాలు అంబరాన్ని తాకాయి. విడుదలైన ప్రచార చిత్రాలన్నీ సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఇక హిట్ మిషిన్ అనిల్ రావిపూడి ఈ సినిమాకు దర్శకుడు కావడంతో విజయం తథ్యం అని జనాలంతా ఫిక్సయిపోయారు. ఇంతటి పాజిటివ్ వాతావరణం మధ్య ఎట్టకేలకు సోమవారం 'మన శంకర వరప్రసాద్‌గారు' సంక్రాంతికి వచ్చేశారు. కథలోకి వెళితే... కేంద్రమంత్రి శర్మ(శరత్ సక్సేనా)కు 'నిన్ను చంపేస్తున్నాం' అంటూ ఓ హంతకుల గ్యాంగ్ నుంచి బెదిరింపు కాల్ రావడం.. ఆయన దగ్గర పనిచేస్తున్న నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్‌వరప్రసాద్(చిరంజీవి) ఆ గ్యాంగ్‌ని తుదముట్టించడంతో కథ మొదలవుతుంది. శంకర్‌వరప్రసాద్‌ని శర్మ తన కుటుంబ సభ్యుడిగా చూసుకుంటూ ఉంటాడు. ఎప్పుడూ సరదాగా ఉండే శంకరప్రసాద్ మనసులో ఏదో బాధ ఉన్నదని గ్రహించిన శర్మ.. ఓ రోజు శంకరప్రసాద్‌ని కారణం అడగుతాడు. భార్యతో విడిపోవడం.. కన్నబిడ్డలకు దూరం కావడం.. ఇవే శంకర వరప్రసాద్ బాధకు కారణాలని శర్మకు అర్థమవుతుంది. అందుకే ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న పిల్లల్ని కలుసుకునే ఏర్పాటు చేస్తాడు శర్మ. ఆ స్కూల్‌లో పీఈటీగా జాయిన్ అయిన శంకర వరప్రసాద్.. తన పిల్లలకు ఎలా చేరువయ్యాడు? అసలు శంకరప్రసాద్ భార్యతో విడిపోవడానికి కారణం ఏంటి? చివరకు ఆ కుటుంబం ఎలా కలిసింది? అనే ప్రశ్నలకు సమాధానమే మిగతా కథకథగా చెప్పుకుంటే పెద్దగా కథేం కాదు. కానీ ఉన్న కథను క్యూట్‌గా.. ఎక్కడా అనవసరపు పాత్రలు కానీ, సన్నివేశాలు



కానీ లేకుండా అర్థవంతంగా నడిపాడు దర్శకుడు అనిల్ రావిపూడి. సాధారణంగా ఇలాంటి కథలకు లాజిక్కులు వెతక్కూడదు. ఈ సినిమాలో కూడా కొన్ని లాజిక్ లేని విషయాలున్నా అవి ఆడియన్స్‌ని అంతగా ఇబ్బంది పెట్టవ్. అపార్థం చేసుకొని విడిపోయిన భార్యకు తానేంటో అర్థం కావాలని తపించే భర్త కథ ఇది. దూరమైన బిడ్డలను అక్కున చేర్చుకోవాలని తహతహలాగే ఓ తండ్రి కథ ఇది. ఈ కథ చుట్టూ వినోదాన్ని మేళవించి జనరంజకంగా మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి. ప్రధాన పాత్రల మధ్య ఏర్పాడే ఆయా పరిస్థితుల నుంచి పుట్టే కామెడీనే ఈ సినిమాలో ఆద్యంతం కనిపిస్తుంది. సిట్యువేషనల్ కామెడీ కావడంతో సినిమా ఎక్కడా విసుగు రాలేదు. ప్రథమార్ధం పాత్రల పరిచయాలు, హీరోహీరోయిన్లు కలవడం, విడిపోవడం, దానికి సంబంధించిన పరిస్థితుల నేపథ్యంలో సాగింది. సమస్యలు సీరియస్‌వే అయినా.. చెప్పడం మాత్రం వినోదంగా చెప్పాడు. ఈ కథలో విలన్ పాత్ర గురించి ప్రత్యేకించి చెప్పాలి. చిరంజీవి సినిమాల్లో విలన్ అంటే అత్యంత శక్తిమంతుడిగా, ప్రమాదకారిగా కనిపిస్తాడు. కానీ ఈ సినిమాలో ప్రధాన విలన్ ఓ కామన్ మ్యాన్ కావడం విశేషం. అతను విలన్‌గా మారే పరిస్థితులు కూడా లాజికల్‌గానే అనిపిస్తాయి. అసలు విలన్ కామన్ మ్యాన్ అవ్వడం వల్లే ఈ కథలో ఆసక్తి ఇంకాస్త పెరిగిందనాలి.ద్వితీయార్థం కొంతభాగం కాస్త సీరియస్ వేలో సాగినా.. చివరి 20 నిమిషాలు వెంకటేశ్ ఎంట్రీతో సినిమా మళ్లీ వినోదంవైపు టర్న్ తీసుకున్నది. వెంకీగౌడాగా తెరపై వెంకటేశ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఓ విధంగా ఆయన ఉన్నంతవరకూ తెరపై అందర్నీ డామినేట్ చేశారు. తెరపై చిరంజీవి, వెంకటేశ్ ఒకే ఫ్రేమ్‌లో సందడి చేయడం.. అభిమానులకే కాదు, సగటు ప్రేక్షకుడికి కూడా కన్నుల పండుగ అనిపించింది. శంకరవరప్రసాద్‌గా చిరంజీవి అభినయం గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఇలాంటి పాత్రలు ఆయన కేక్‌వాక్. ఎప్పటిలాగే తనదైన యాక్షన్, కామెడీ, ఎమోషన్స్‌తో ఆడియన్స్‌ని అలరించారు చిరంజీవి. సరదాగా ఉన్నప్పుడు 'చంటాబ్బాయి'ని గుర్తు చేస్తూ.. అవసరమైనప్పుడు రౌడీ అల్లుడ్నీ, ఘరనామొగుడ్నీ యాదికి తెస్తూ.. పాటల్లో 'కొండవీటి దొంగ'ను.. యాక్షన్‌లో 'గ్యాంగ్ లీడర్'ని గుర్తు చేస్తూ వింటేజ్ మెగాస్టార్ తెరపై సాక్షాత్కరించారని చెప్పక తప్పదు. ఇక ఇందులో చిరంజీవికి సమానమైన పాత్ర నయనతారది. ఆ పాత్రలో ఉండే దర్పం, అభిజాత్యాన్ని అద్భుతంగా పలికించింది నయనతార. ఆమె చేయడం వల్ల ఆ పాత్రకు నిండుదనం వచ్చిందని చెప్పొచ్చు. ఇక సచిన్ ఖేడేకర్‌ది ఇందులో కీలకమైన పాత్ర. ఎప్పటిలాగే తనదైన అభినయంతో ఆయన ఆకట్టుకున్నారు. మిగతా నటీనటులంతా తమదైన పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. ఇక చివరిగా వెంకటేశ్ చివరి 20 నిమిషాలు ఆయన సినిమాలో కనిపిస్తారు. అప్పటివరకూ ఓ స్థాయిలో నడిచిన సినిమాను తన రాకతో పరుగులు పెట్టించాడు వెంకటేశ్. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ నిజంగా సూపర్బ్. చిరంజీవి, వెంకటేశ్ పాత్రల్నీ ఆయన ట్యాకిల్ చేసిన తీరు మాత్రం నిజంగా అభినందనీయం. ఇక ఈ సినిమా ప్రధాన బలాల్లో భీమ్స్ సంగీతం ఒకటి. ప్రతి పాటా జనాలకు నచ్చింది. నేపథ్య సంగీతం కూడా ఆకట్టుకునేలా ఉంది. సమొత్తంగా ఆద్యంతం తనదైన కామెడీతో గిలిగింతలు పెడుతూ.. అక్కడక్కడ ఎమోషన్స్‌తో మనసుల్ని గిల్లుతూ, అవసరమైన చోటా మెగాస్టార్ గ్రేస్‌ని నేటి తరానికి పరిచయం చేస్తూ, అభిమానులకు వింటేజ్ మెగాస్టార్‌ని గుర్తు చేస్తూ.. అద్భుతంగా సినిమాను మలిచాడు దర్శకుడు అనిల్ రావిపూడి.



## నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు

విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా,సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది.పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.

-------------

## సంక్రాంతికి రొమాంటిక్ టచ్ ఇస్తున్న రవితేజ!




రవితేజ తన సినిమాల విషయంలో ఎంత మాత్రం గ్యాప్ రానీయడు. అనుకోకుండా ఒక్కోసారి లెక్క తప్పడం వలన, ప్రాజెక్టులు ఆలస్యమవుతూ ఉంటాయే తప్ప, తానుగా ఆలస్యం చేయడమనేది తనకి ఎంతమాత్రం అలవాటు లేని పని. నాన్చడం ఆయనకి ఎంత మాత్రం ఇష్టం ఉండదు. అందువల్లనే ఆయన నుంచి చకచకా సినిమాలు వచ్చేస్తూ ఉంటాయి. అలా ఈ సంక్రాంతికి వస్తున్న సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా, ఈ నెల 13వ తేదీన విడుదల కానుంది. రవితేజ కథనాయకుడిగా నటించిన ఈ సినిమాలో, కథనాయికలుగా ఆషికా రంగనాథ్ – డింపుల్ హయతి అలరించనున్నారు. ఈ ఇద్దరితో కలిసి రవితేజ చేసే రొమాన్స్, ఫ్యామిలీ ఆడియన్స్ కి నచ్చేలా కామెడీ టచ్ తో నడుస్తుందని అంటున్నారు. డింపుల్ కి ఉన్న హాట్ ఇమేజ్ .. ఆషికకి గల ఫాలోయింగ్ ఈ సినిమాకి ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్ ల ద్వారా మంచి మార్కులు కొట్టేసిన కిశోర్ తిరుమల ఈ సినిమాకి దర్శకత్వం వహించడం విశేషం. 'నా సామిరంగ' సినిమాలో నాగార్జున సరసన గ్లామర్ పరంగా సందడి చేసిన ఆషికా రంగనాథ్ ఆ తరువాత చేసిన సినిమా ఇది. భార్యకీ .. ప్రియురాలికి మధ్యలో నలిగిపోయే పాత్రలో రవితేజ నటన, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చుతుందని అంటున్నారు. సంక్రాంతి సినిమా నుంచి ప్రేక్షకులు కోరుకునే అన్ని రకాల అంశాలు ఈ సినిమాలో ఉంటాయని చెబుతున్నారు. చూడాలి మరి ఈ సంక్రాంతి బరిలో ఈ సినిమా ఏ స్థాయిలో సందడి చేస్తుందో.





## ఆ పాత్రకు ఒక మొండితనం ఉంది...

### : శోభిత ధూళిపాళ్ల

ప్రముఖ నటి శోభితా ధూళిపాళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా క్రైమ్ సస్పెన్స్ డ్రామా 'చీకటిలో'. ఈ చిత్రంలో ఆమె సంధ్య అనే పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా త్వరలో అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల కానున్న నేపథ్యంలో, శోభిత తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సంధ్య పాత్రలో నటించడం ఒక అద్భుతమైన అనుభవం అని ఆమె పేర్కొన్నారు.తన పాత్ర గురించి వివరిస్తూ, "ఆమె ఒక ముక్కుసూటి అమ్మాయి. స్వతంత్రంగా ఆలోచిస్తుంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తన నమ్మకాలకు కట్టుబడి ఉంటుంది. ఆమె నిర్ణయాల వెనుక ఒక ప్రత్యేకమైన మొండితనం, దానికి ఒక చరిత్ర కూడా ఉంది" అని శోభిత తెలిపారు. హైదరాబాద్ వీధులు, ఇతర తెలుగు ప్రాంతాల సాంస్కృతిక నేపథ్యం ఉన్న పాత్ర కావడం వల్ల, అందులో సులభంగా ఒదిగిపోగలిగానని ఆమె చెప్పారు."ప్రైమ్ ఒరిజినల్ ప్రాజెక్ట్‌లో భాగం కావడం ఎంతో ప్రత్యేకమైనది. 'మేడ్ ఇన్ హెవెన్' నుంచి 'చీకటిలో' వరకు నా ప్రయాణం స్ఫూర్తిదాయకంగా సాగింది. జనవరి 23న ప్రైమ్ వీడియోలో సినిమా విడుదలయ్యాక, సంధ్యగా నాలోని మరో కోణాన్ని ప్రేక్షకులు చూస్తారు" అని శోభిత ఆశాభావం వ్యక్తం చేశారు.హైదరాబాద్ నేపథ్యంలో సాగే ఈ కథలో, నిజాలను వెలికితీసే క్రమంలో సంధ్య అనే ట్రూ క్రైమ్ పాడ్‌కాస్టర్ నగరంలోని కొన్ని చీకటి రహస్యాలను ఎలా ఎదుర్కొందనేది చూపిస్తారు. ఈ చిత్రంలో విశ్వదేవ్ రాచకొండ హీరోగా నటించగా, చైతన్య విశాలాక్షి, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్ కీలక పాత్రలు పోషించారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డి. సురేష్ బాబు నిర్మించారు. ఈ చిత్రం జనవరి 23 నుంచి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

## సుప్రీంను ఆశ్రయించిన జననాయగన్

'జన నాయగన్'కు మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'జన నాయగన్' టీమ్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టాలని కోరుతూ నేడు పిటిషన్ వేసింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డును మద్రాసు హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను జనవరి 21వ తేదీకి వాయిదా వేసింది. ఇప్పుడీ స్టే పై చిత్రబృందం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.



## రాజాసాబ్ మూడ్రోజుల వసూళ్ళు 183 కోట్ల గ్రాస్

మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన 'ది రాజాసాబ్' సినిమా సోషియో ఫాంటసీ డ్రామాగా రూపొందింది. మైండ్ గేమ్ ఛాలెంజింగ్‌గా వచ్చిన ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లో సందడి చేస్తోంది. నైజాం ప్రీమియర్స్ పరంగా కాస్త దెబ్బ పడిన ఓవరాల్ మాత్రం సాలిడ్ స్టార్టప్ అందుకుంది రాజాసాబ్. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 112 కోట్లు గ్రాస్ వసూలు చేసింది. దీంతో.. ప్రభాస్ కెరీర్లో వంద కోట్ల ఓపెనింగ్స్ రాబట్టిన 6వ సినిమాగా రాజాసాబ్ రికార్డ్ నమోదు చేసింది. మిక్స్ టాక్ వచ్చిన సరే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్నాడు రాజాసాబ్. ఇక ఈ సినిమా ఫస్ట్ వీక్ రన్ ఫినిష్ చేసుకుంది. రిలీజ్ అయిన మూడు రోజులకు గాను రూ. 183 కోట్ల గ్రాస్ రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక నేటి నుండి వరుస సెలవలు కావడంతో బుకింగ్స్ లో జోరు చూపిస్తూ ఈ రోజు ముగిసేనాటికి రూ. 200 కోట్ల మార్క్ అందుకుంటుందనీ ట్రేడ్ అంచనా వేస్తుంది.

